ధర్మవరం డిప్యూటీ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-అట్లూరు : రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ నాయకులు (వీఆర్ఏ)లు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నప్పటికీ సహకరించాల్సిన పై అధికారులు ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం వ్యక్తిగత పనులు చేయలేదని నానా దుర్భాషలాడిన ధర్మవరం డిప్యూటీ తాహశీల్దార్ ఈశ్వరయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వ పనులు చేసేందుకు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మాత్రమే పనిచేస్తారని అధికారుల వ్యక్తిగత పనులు ఏమాత్రం చేయరని దీనికి సంబంధించిన ప్రభుత్వ జీవోలు కూడా ఉన్నాయని ఇలాంటి వెట్టిచాకిరి

-2లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 5, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

దర్జాగా రహదారి ఆక్రమణ

- ఐదు అడుగుల కోసం 500 మంది రైతులకు ఇక్కట్లు
- న్యాయం చేయాలని మీడియా సమావేశంలో రైతులు ఆవేదన

విశాలాంధ్ర -రాజంపేట: మండల పరిధిలోని ఊటుకూరు సమీపంలో గల అశోక్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న 1497 సర్వే నెంబర్ లో 43 సెంట్ల పోరంబోకు స్థలాన్ని ప్రస్తుతం కడప నగరంలో నివాసం ఉంటున్న రాజంపేటకు చెందిన ఊటుకూరు గ్రామస్తుడు రైతులకు పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా దర్జాగా కబ్జా చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆ సర్వే నంబర్ కు సమీపంలోని రైతులు ఆదివారం పాత్రికేయుల సమావేశంలో విలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999లో సరస్వతమ్మ మంత్రిగా ఉన్న హయాంలో కబ్జాదారుడు తన రాజకీయ పరపతిని వినియోగించుకుని 35 సెంట్లు రాజంపేట లోను, 8 సెంట్లు కడపలోను ఫేక్ రికార్డులు చేసుకుని ఉన్న పొలాలలోకి రైతులు వెళ్లేందుకు వీలు లేకుండా అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. 115 అడుగుల మేర ఉన్న రాస్తాను ఆక్రమించి దౌర్జన్యంగా సర్వే రాళ్లను దాటి కంచె నిర్మించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. తాము 2014 నుంచి

-3లో

జగనన్న ప్రభుత్వంలో...

యాదవులకు అధిక ప్రాధాన్యత

డిప్యూటీ సీఎం అంజద్ బాషా, ఎమ్మెల్యే రవి రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: జగనన్న ప్రభుత్వంలో యాదవులకు అధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని అంశాల్లో వారిని భాగస్వాములను చేయడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎస్‌బీ అంజద్‌బాష, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప నగర శివార్లలోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అధ్యక్షతన కమలాపురం నియోజకవర్గ యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి బీసీలు వెన్నముక వంటి వారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో సామాజిక న్యాయం ఎవరూ అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 70 శాతం మంత్రి పదవులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి దక్కగా, పదిమంది బీసీ మంత్రులు ఉన్నారన్నారు. నలుగురు బీసీలను రాష్ట్రం నుంచి రాజ్యసభకు పంపితే, అందులో ఇద్దరు యాదవులు ఉండడం విశేషమన్నారు. రాబోయే ఎన్నికలకు ప్రస్తుతం ఇస్తున్న సీట్లలో కూడా రెండు ఎంపీ, మూడు ఎమ్మెల్యే సీట్లు యాదవులకు ఇవ్వబోతున్నారన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను చూసే బీసీలు టీడీపీ వైపు మొగ్గుచూపారేతప్ప చంద్రబాబును చూసి కాదన్నారు. చంద్రబాబు పాలనలో బీసీలకు కులాల వారీగా పనిముట్లు ఇచ్చి వారిని ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 వేల మంది బీసీలకు పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమైందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును బీసీలు నమ్మరాదని, జగనే మా నమ్మకం, జగనే మా భవిష్యత్తు అని నిరూపించాలన్నారు. అనంతరం

-2లో

ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణ

జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఆగ్రో ఎకాలజీ కార్యక్రమాలను పరిశీలించి బలోపేతం చేసే ప్రణాళికలను రూపొందించడం కోసం పర్యటిస్తున్న జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులతో పాటు అంతర్జాతీయ సంస్థకు చెందిన ప్రతినిధి బృందం పులివెందుల ఇండో గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ టర్నింగ్ సెంటర్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా జర్మన్ ప్రభుత్వ బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అమలు చేసే విషయంలో ప్రభుత్వం, అధికారులు, రైతులు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. ప్రకృతి వ్యవసాయం చేరవేయాలనే అంకితభావం కనిపిస్తోందన్నారు. సీనియర్ సలహాదారు క్లిష్టోఁస వాన్ స్టెచో మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న గణనీయమైన మార్పు ప్రపంచానికే సవాల్‌గా నిలుస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసే ప్రకృతి వ్యవసాయంపై నాలుగేళ్ల డిగ్రీ కోర్సు రైతు శాస్త్రవేత్తలు ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తారన్నారు. గతంలో జర్మన్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కాకముందు తాను క్లిమేట్ చేంజ్‌పై అనేక పరిశోధనలు చేశారని తెలిపారు. ప్రస్తుత సమయంలో వస్తున్న మార్పులు ప్రపంచ దేశాలకు పెను సవాలుగా మారాయన్నారు. ఇలాంటి సమయంలో ప్రకృతి వ్యవసాయం డిగ్రీ కోర్సు చేస్తున్నందుకు రైతు శాస్త్రవేత్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత సొంత గ్రామాలను క్లిమేట్ ఫలితం గ్రామంగా తీర్చిదిద్ది ఆ తర్వాత ప్రపంచాన్ని మార్చే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కెఎఫ్‌డబ్ల్యు సీనియర్ సెక్టార్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్ మాట్లాడుతూ రైతు శాస్త్రవేత్తలలో చాలా ఉత్సాహం కనిపిస్తోందన్నారు. డిగ్రీ కోర్సు పూర్తి చేసిన తర్వాత మంచి భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు.ఎన్విరాన్‌మెంటు క్లైమేట్ చేంజ్ అండ్ బయోడైవర్సిటీ విభాగం క్లస్టర్ కో ఆర్డినేటరు మొహ్మద్ ఎల్ ఖనాద్ మాట్లాడుతూ రైతు శాస్త్రవేత్త గురించి ఇప్పటి వరకు విన్నారని,

-2లో

రాజంపేట టిడిపిలో నయా జోష్

- బలపడుతున్న చమర్తి సారథ్యం
- తెలుగు తమ్ముళ్లలో నూతనోత్సాహం
- ప్రజాక్షేత్రంలో పట్టునిలుపుకుంటున్న జగన్ రాజు
- 2024 ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా టిడిపి అడుగులు

విశాలాంధ్ర -రాజంపేట: ఉమ్మడి కడప జిల్లాలో టిడిపి బలోపేతమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా ప్రజాక్షేత్రంలో గెలుపు గుర్రాలను గుర్తించి వారికే వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్ర నాయకత్వం తమవంతు ప్రయత్నాలను ఇప్పటికే ముమ్మరం చేసింది. గత మూడు సంవత్సరాలుగా పార్టీకి విధేయుడిగా ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలపై గళం విప్పుతున్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధికార పార్టీకి దీటుగా నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. అధికార పార్టీ వైఎస్ఆర్సిపికి పోటాపోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.గత టిడిపి ప్రభుత్వంలో అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను, అభివృద్ధిని వివరించడంలో చమర్తి సఫలీకృతులయ్యారనే చెప్పవచ్చు. రానున్న 2024 ఎన్నికల్లో జనసేనతో పొత్తు రాజకీయాలు ఎలా ఉన్నా రాజంపేటలో గెలుపే లక్ష్యంగా టీడీపీ రాష్ట్ర నాయకత్వం పావులు కదుపుతుంది. గత నెల 27న పీలేరు నియోజకవర్గంలో జరిగిన రా.. కదలి..రా చంద్రబాబు బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగంతో తెలుగు తమ్ముళ్లలో

-2లో

నాగూర్ దర్గా ప్రెసిడెంట్ కు శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తమిళనాడు లోనీ నాగూర్ లో వెలసి ఉన్న చారిత్రాత్మక మైన హజరత్ షా హుల్ హమీద్ (ఖాదర్ వలి) సాహెబ్ దర్గా లొ నాగూర్ దర్గా ప్రెసిడెంట్ ఎస్ సయ్యద్ మొహమ్మద్ ఖలీఫా సాహెబ్ ఖాద్రి గారి మనవరాలు పెళ్లి వివాహ వేడుకలలో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొని పెళ్లికుమారునికి మరియు దర్గా ప్రెసిడెంట్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత దర్గాలో సయ్యద్ సలావుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ దర్గాలో ప్రార్థనలు నిర్వహించినందుకు మనసుకు ప్రశాంతత లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగరం నుంచి ముస్లిం ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బలిజ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గ్రేటర్ రాయలసీమ లో బలిజ కులస్తులు దాదాపు 36 లక్షల మంది ఉన్నారు.ఈ బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు.వారందరు ముందుకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వీపీ. నారాయణస్వామి అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆరు జిల్లాల బలిజలందరూ త్వరలో ఒక సమావేశం జరుపుటకు నిశ్చయించు ఉన్నామన్నారు. అలాగే ఏపీ స్టేట్ కాపునాడు తన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రేటర్ రాయల సీమ అధ్యక్షులుగా గాజులపల్లి సుబ్బరాయుడు, గ్రేటర్ రాయలసీమ ప్రధాన కార్యదర్శిగా అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, వైయస్సార్ కడప జిల్లాకు అధ్యక్షులుగా నాగేల్ల సుబ్బనరసింహులులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ ఆరు జిల్లాల అధ్యక్షులు కలుపుకొని గ్రామ, మండల, జిల్లా అధ్యక్షుల తో గ్రేటర్ రాయలసీమ మహాసభ ను జరుపుటకు త్వరలో నిర్ణయిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కానుపూరి కృష్ణమూర్తి, యు. వెంకటసుబ్బయ్య, సురేష్ పాల్గొన్నారు.

బొలెరో వాహనం వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం ఎం తుమ్మల పల్లి సమీపంలోని యురేనియం ప్రాజెక్టునకు సంబంధించిన ఎస్ఎమ్ఎస్ కంపెనీ వేంపల్లె మండలం ఇడుపుల పాయ ఆర్కేవ్యాలీ స్టేషన్‌కు బొలె రా వాహనం వితరణగా ఇచ్చారు. ఎస్ఎమ్ఎస్ కంపెనీ తరుపున అందజేసిన బొలెరో వాహనాన్ని కంపెనీ చీఫ్ సెక్రటరీ ఖలీల్ సౌదాగర్ చేతుల మీదుగా పోలీసులకు అప్పగించారు. బొలేరా వాహనం వితరణ అందించిన ఎస్ఎమ్ఎస్ కంపెనీని వారు అభినందించారు.

..సస్పెండ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) నుండి ఏనాడో వీఆర్ఏలు విముక్తి పొందారని డిప్యూటీ తాహాశీల్దార్‌గా ఉన్న వ్యక్తి ప్రభుత్వ జీవోలు చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు హితవు పలికారు. ఈ కార్యాలయంలో వాచ్‌మెన్, అటెండర్ పనులు వీఆర్ఏలు చేయరని గుర్తెరగాలని తెలిపారు. భవిష్యత్తులో ఈయన ఇలాంటి వ్యక్తిగత అజమాయిషీ పనులు ఎక్కడ నిర్వహించిన వీఆర్ఏలు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి తగిన బుద్ధి చెబుతారని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

.. పర్యావరణ పరిరక్షణ

(మొదటి పేజీ తరువాయి) ప్రస్తుతం ప్రత్యక్షంగా మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సిలబస్‌కానీ, టెక్స్‌బుక్స్‌కానీ లేని ఏకైక కోర్సు ఫార్మర్ సైంటిస్టు కోర్సు అన్నారు. ప్రధానంగా రైతు శాస్త్రవేత్తలు తమ వ్యవసాయ క్షేత్రంలో చేసే ప్రయోగాలే కోర్సులలో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కోర్సు ప్రారంభించే క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని, సైన్స్‌ను రైతుల చెంతకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. కోర్సు పూర్తయ్యేనాటికి ప్రతి రైతు శాస్త్రవేత్త నెలకు రూ. 25వేల నుంచి రూ. 50వేల వరకు సంపాదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం అంర్జాతీయ బృందం సభ్యులు అకాడమీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కాశినాయన : విద్యార్థులు పుస్తక పఠనం అలవరచుకుని గ్రంథాలయ పుస్తకాలను చదివితేభవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని రాష్ట్ర పతి అవార్డు గ్రహీత దాదాపీర్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి తెలిపారు. ఆదివారం కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ రెడ్డి కొట్టాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయం లోని పుస్తకాలను విద్యార్థులు ఉత్సాహంగా చదివారు.ఈ కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి విద్యార్థులతో మాట్లాడుతూ ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా కథలు, పాటలు తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తానన్నా రు. పుస్తక పఠనంతో సంభాషణ చాతుర్యం పెరుగు తుందన్నారు. పుస్తక పఠనంతో భవిష్యత్తులో విద్యార్థులు ట్రబుల్ షూటర్స్ గా తయారవుతా రన్నారు. హరిత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గ్రంథాలయంలోని ప్రతి పుస్తకాన్ని విద్యార్థులు చదవాలన్నారు. పాఠశాలలో గ్రంథాల యాన్ని ఏర్పాటు చేసిన హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ కు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

తహశీల్దార్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విధి నిర్వహణ లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలతో, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు కలిగి ఉండే అధికారులకు శాఖా పరంగానూ సమాజ పరంగానూ మంచి గుర్తింపు ఉంటుందని రెవెన్యూ స్టాఫ్ పేర్కొన్నారు. రైల్వేకోడూరు తహశీల్దార్‌గా పనిచేస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది తిరుపతికి బదిలీ అయిన శుభ సందర్భంగా బి.రామమోహన్‌కు ఆదివారం మధ్యాహ్నం తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ స్టాప్ అద్వర్యంలో జరిగిన వీడ్కోలు, సన్మానసభలో శాలువా కప్పి నిలువెత్తు పూలమాలతో ఘనంగా సన్మానించారు. కోడూరులో పని చేసిన కాలాన్ని ఏప్పుడూ మరిచిపోను గుర్తు పెట్టుకుంటాను అని తహశీల్దార్ బి.రావమోహన్ పేర్కొన్నారు. రెవిన్యూ స్టాఫ్, పాత్రికేయులు అందించిన సహకారం మరువలేన న్నా రు. అందరి మన్ననలు పొందిన మంచి అధికారికి పదోన్నతి లభించడం ఆనం దాన్ని కలిగిస్తున్నా సార్ సేవలు స్థానికంగా ఉండవనే భావన రెవిన్యూ సిబ్బందికి భాధ కలిగించింది. డిప్యూటి తహశీల్దార్ డి.అమరేశ్వరి, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు మానస, ఆర్ఐ రాజశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎ.శిద్దేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, మండల సర్వేయర్ కర్నాటి సుదర్శన్, కంప్యూటర్ ఆపరేటర్లు పెనుగొండ సుబ్బరాయుడు, కిరణ్ కుమార్, వెంకటసాయి రాఘవేంద్ర, విఆర్ఓ లు బిఎల్ఓలు, విఆర్ఎలు, ముదాములు తదితరు లు వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవిన్యూ స్టాఫ్ అద్వర్యంలో పసందైన విందు ఏర్పాటు చేశారు.

సర్వర్ సమస్యతో రిజిస్ట్రేషన్లు ఆలస్యం

జనం సమస్యలను పట్టించుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : జగనన్న కాలనీలలో నివాస గృహాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో గంటల తరబడి సర్వర్ సమస్యతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వర సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ, నగర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, భాగ్యలక్ష్మి, బుజ్జిలు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం కడప తాహాసిల్దార్ కార్యాలయం చేరుకున్న స్థానిక జగనన్న కాలనీల గృహ లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలలోని ఇళ్ళను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని ఉదయం 8 గంటలకే తాహాసిల్దార్ కార్యాలయం వద్దకు రావాలని సంబంధిత వాలంటీర్లు లబ్ధిదారులకు ఫోన్‌లు చేసి చెప్పారని, ఇళ్ళ పట్టాలతో కుటుంబంతో పిల్లలతో తరలి వచ్చిన లబ్ధిదారులు సర్వర్ సమస్యతో తాహాసిల్దార్ కార్యాలయంలో, ఆవరణంలో గంటల తరబడి వేచి చూస్తూ, పలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఎన్నికల హడావుడిలో రాష్ట్రమంతా ఒక్కసారి అన్ని చోట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలో సంబంధిత రిజిస్ట్రేషన్ అండ్ రెవెన్యూ అధికారులు సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టకుండా సర్వర్ కెపాసిటీ పెంచి సక్రమంగా రిజిస్ట్రేషన్లు సకాలంలో అయ్యేవిధంగా ప్రభుత్వం సర్వర్ సమస్యను అధిగమించాలని వారు డిమాండ్ చేశారు.

.. టీడీపీలో నయా జోష్

(మొదటి పేజీ తరువాయి) నూతన ఉత్సాహం కనిపిస్తోంది. అంతే కాకుండా టిడిపి గెలుపు లక్ష్యంగా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్ని నియోజకవర్గాలలో సమీక్ష సమావేశాలను నిర్వహించి టిడిపిని ప్రజలలోకి తీసుకువెళ్లేం దుకు వ్యూహాత్మకంగా రాష్ట్ర నాయత్వం పావులు కదుపుతోంది. మరోవైపు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని నియోజక వర్గంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పిస్తూ వ్యక్తిగతంగా సహాయ సహకారా లు అందిస్తూ చమర్తి దూసుకువెళ్తున్నారు. రాజకీయం కంటే ప్రజా సేవే తన లక్ష్యమన్న నినాదంతో ముందుకు వెళ్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు చమర్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులకు ధీటుగా చమర్తి రాజకీయం ఉండబోతుందన్న సంకేతాలు రాజంపేట నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి.

.. అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీలు ఎంవీ రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ లు యాదవ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి తోడ్పాటును వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, శివ యాదవ్, కళాయాదవ్, భాస్కర్ యాదవ్, గంగరాజు, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం జగన్‌తోనే సాధ్యం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వంతెనను, గ్రామ సచివాలయం, విలేక్‌క్లినిక్‌లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిర పాలన కొనసాగుతోందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. ఆ దిశగానే వైసీపీ ప్రభుత్వ పాలన అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. జగన్ పాలనలో రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. జగన్ నేతృత్వంలో అమలు చేసిన నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జగన్ సంక్షేమ పథకాలు దిగ్విజయంకావడంతో మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో ఉందన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పక నేరువేరుతుందని ఆయన వెల్లడించారు. కాగా వేంపల్లెలో అనేక మంది ఆయన సమక్షంలో వైసీపీలో చేరారు. స్వచ్ఛందంగా వచ్చిన వారిని అవినాష్‌రెడ్డి సాదరణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంటూరు ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 10,11 తేదీలలో గుంటూరులో జరిగే ఇస్తిమాలో ముస్లిం సోదరులు చేసిన ఏర్పాట్లను ఆదివారం రాయచోటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎంఎల్ఏ ముస్తఫా, పొన్నూరు ఎంఎల్ఏ కిలారి రోశయ్య,మాజీ ఎంఎల్ఏ జియా ఉద్దీన్,గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడులుపరిశీలించారు.నిర్వహణా ఏర్పాట్లుపై మత గురువులుతో చర్చించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏలు శ్రీకాంత్ రెడ్డి, ముస్తఫా,కిలారి రోశయ్య,మాజీ ఎంఎల్ఏ జియా ఉద్దీన్,మేయర్ మనోహర్ నాయుడులు మాట్లాడుతూ రెండు రోజుల పాటు గుంటూరులో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్దలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు రెండు లక్షల మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం హర్షదాయక మన్నారు. ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని, ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని వారు ఆకాంక్షించారు.

బీజేపీ నాయకుల సంబరాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బిజెపి నాయ కులు, మాజీ హోం మంత్రి లాల్ కృష్ణ ఆద్వానీకి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇచ్చినందుకు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం సర్కిల్లో సంబరాలు నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్లో రెండు స్థానాలు ఉన్న బీజేపిని ఈరోజు అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఆద్వానీకి దక్కుతుందని అన్నారు. భారతదేశ ఉక్కు మనిషిగా పిలుచుకునే ఆద్వానికి భారతరత్న అవార్డును కేంద్రం ప్రధానం చేయడం ఈ దేశానికే గర్వకారణం అని తెలిపారు. దేశ సౌభాగ్యం కోసం, బీజేపి అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు పనిచేశారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు నరేంద్రకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్రెడ్డి, రఘురామిరెడ్డి, శరత్బాబు, నరసింహులు, ఆంజనేయులు, పల్లా పురుషోత్తం, చిన్న, బోరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో పెట్టుబడులు.. వైసీపీ పాలనలో గంజాయి

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పన చేయలేక పోవటంతో యువతకు ఉద్యోగాలు రాక 1745 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఆదివారం చెన్నూరులో విలేకరులతో అక్బర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఇవ్వలేదని జగన్ ప్రభుత్వం యువతను దగా చేసిందన్నారు. దేశంలో 11శాతం నిరుద్యోగ సమస్య ఉంటే ఈ ప్రభుత్వం నిర్వాహకంతో 24శాతం ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ సమస్య ఉందని తెలిపారు. దేశంలో ఎక్క డ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం ఈ ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత గంజాయి మత్తులో మునిగితేలుతున్నారని దీనిమూలంగా క్రైమ్ పెరిగిందన్నారు. తెదేపా పాలనలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్ నేడు వైకాపా పాలనలో స్మగ్లింగ్లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, మన్సూర్ అహమ్మద్, ఖాదర్ సాహెబ్, లక్ష్మయ్య,రోషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆశా కార్యకర్తలను ప్రభుత్వ మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యమాలను చేపడతామని ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా ఇంఛార్జి గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ ఆయన మాట్లాడుతూ చనిపోయిన ఆశా కార్యకర్తలకు 10 లక్షల రూపాయలు ప్రమాద భీమా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు ఇవ్వాల్సిన టిబి, లెప్రసి,టూబెక్టమీ,కరోన ఇతర అలవెన్సులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలరూపాయలు ఇవ్వాలన్నారు.రిటైర్మెంట్ వయసు 62 కు పెంచాలన్నారు.ఈ సమావేశంలో అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ ఎన్. సరోజమ్మ,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమ్మ, కార్యకర్తలు రత్నమ్మ,భాగ్యమ్మ, సుబ్బమ్మ, విజయమ్మ,కుమారి,చంగమ్మ, ప్రసన్న,శోభ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

సూపర్ సిక్స్ పథకాలు వివరించిన పుత్తా

విశాలాంధ్ర - చెన్నూరు : తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపిస్తే ఇంటింటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతా యని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజక వర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కొండ పేట గ్రామంలో ఆదివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మం కొండపేట మాజీ సర్పంచ్ ఎం మోహన్ రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేత ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను వివరిం చడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా నరసిం హారెడ్డి మాట్లాడుతూ గత పాలనలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి గ్రామానికి రోడ్లు మంచి తాగు నీటి వసతి యువతకు ఉద్యోగ అవకాశాలు సబ్సిడీతో రుణాలు కుల వృత్తులకు చేతి పనిముట్లు ఇలా ఎన్నో అందించమన్నారు. పల్లెల నుండి పట్టణాలకు కూలి పనులకు వెళ్లే పేదల కోసం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే అన్నం పెట్టిన ఘనత చంద్రబాబుదె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషు, యువనేత సంజీవ్ పవన్, శ్రీకాంత్ యాదవ్, బాలకృష్ణారెడ్డి, బేల్దారి బాలకృష్ణారెడ్డి, గురివిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మాడిశెట్టి రవిశంకర్, మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, మండల ఉపాధ్యక్షుడు కుంచెం రామకృష్ణారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జన్న, ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజంపేట వైసీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాజంపేట నియోజక వర్గంలో వైకాపా తరపున పార్టీ అధిష్ఠానం మేరకు వైకాపా అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాజంపేట నియోజ కవర్గం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాజంపేట వైకాపా అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక హరిత హోటల్లో ఒంటిమిట్ట మండల వైకాపా నేతలతో రాజంపేట నియోజకవర్గం పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాజం పేట వైకాపా అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, పెన్నాసిమెంట్స్ అధినేత పుట్టంరెడ్డి వేణుగోపాల్రెడ్డి, మేడా సోదరుడు మేడా రఘు నాథ రెడ్డి, ఆకేపాటి అనిల్కుమార్రెడ్డి, హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్రెడ్డి, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యా రు. వారు మాట్లా డుతూ రాజంపేట నియోజక వర్గంలోని వైకాపా అభ్యర్థిని ఖచ్చితంగా గెలిపించుకుని తిరిగి జగన్ మోహన్రెడ్డిని సీఎంగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం ఎన్నికలకు సిద్ధం పోస్టర్ను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీ నారా యణరెడ్డి, కొండ మాచుపల్లె సర్పంచ్ శివ నారాయణ, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తినరసిం హులు, లంకా రామిరెడ్డి, సాలా బాద్ చంద్రశేఖర్ రెడ్డి, నర్వకాట పల్లె సర్పంచ్ ఎం. వెంకట రెడ్డి, చేలూరు శేషారెడ్డి, ఆకేపాటి శివా రెడ్డి, తాజు ద్దీన్, డీలర్ మస్తాన్, షేక్ అజ్జు తుల్లా, చెర్లో పల్లె సర్పంచ్ సొంట వెంకట సుబ్బారెడ్డి, సాలా బాద్ ఉప సర్పంచ్ గోర్ల వెంకటేశ్వ రరెడ్డి, సాలాబాద్ సర్పం చ్ ప్రతినిధి అబ్బులు, కూండ్లగంగిరెడ్డి, పాల్గొన్నారు.

జోన్-4 పరిధిలో నేడు ఎంఎల్హెచ్పి ఉద్యోగాలకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర -కడప: జోన్4 పరిధిలో ఎంఎల్హెచ్ పి ఉద్యోగాలకు కౌన్సిలింగ్ సోమవారం రోజున జరుగునని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి తెలిపారు .వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ కడప నగరంలోని మద్రాస్ రోడ్ లోని మున్సిపల్ స్టేడియం పక్కన ఐఎంఏ హాల్ నందు 56 మంది ఎంఎల్ హెచ్ పి లకు కౌన్సిలింగ్ సోమవారం నాడు జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తి కావడంతో సోమవారం వీరికి పోస్టింగులు కోసం కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఎంపికైన అభ్య ర్థులు వారికి సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలను తీసుకెళ్లాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా సమర్ధ వంతంగా కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అధికా రులు ఏర్పాట్లు చేశారు.

అవినీతి రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అక్రమాల కు పాల్పడిన రెవెన్యూ అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన బాధిత రైతులు పప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, షేక్ సకీయా బేగం, ముత్తుముల మల్లికార్జున రెడ్డి, షేక్ హుస్సేన్ పీరా ఆదివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. రంగసము ద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 1185/1లో ఎన్హెచ్ -167- రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం డబ్బుకోసం పోరుమామిళ్ల మండల సర్వేయర్ జానీ, వీఆర్వో రామ లక్ష్మమ్మ అక్రమార్కులతో జతకలిసి లంచాలకు దిగజారి తప్పుడు సర్వేకి తెరలేపి అసలైన లబ్దిదారులకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆర్డీవో ఆకుల వెంకటరమణ దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆర్డీవో ఆకుల వెంకటరమణ పేద రైతుల పక్షాన నిలిచి సర్వేయర్ జానీ, ఆర్ఐ యానాదయ్య, విఆర్వో రామలక్ష్మమ్మ పైన కఠినంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపినట్లు రైతులు చెప్పడం జరిగింది. రోడ్డు విస్తరణకు సంబంధిం చిన నష్టపరిహారం అడ్డంగా మింగాలని చూసిన వీరపోగు బాల గురయ్య, సగిలి విజయకుమార్, ఈరి తేరేషమ్మలపై క్రిమినల్ కేసులు పెట్టాలని కూడా ఆర్డీవో రిపోర్ట్ పంపించడం జరిగింది అన్నారు. ఆర్డీవో వెంకట రమణ అసలైన రైతుల పక్షాన నిలిచారని బాధిత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు పత్రాలతో, తప్పుడు సర్వేలతో, తప్పుడు రిపోర్టులతో ఒక సంవత్సర కాలం నుంచి రైతులను ఇబ్బందులు పెడుతూ అనేక కష్టాలకు గురిచేస్తున్న అక్రమార్కులు, రెవెన్యూ అధికారుల పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఆర్డీవోను కోరుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంఆర్పీఎస్ గ్రామ కమిటీలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలోని వలసపల్లె గ్రామం లో ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల సహదేవుడు మాదిగ తెలియజేశారు. గ్రామంలో పలు విభాగాలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను నియమించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా మండల అధ్య క్షులు బూచుపాటి రామాంజ నేయులు మాట్లాడుతూ వలసపల్లె గ్రామ అధ్యక్షులు ఎస్.సుబ్బారా యుడు, ఉపాధ్యక్షులుగా పుల్లయ్య, మహిళా అధ్యక్షురాలిగా మహేశ్వరి, ఉపాధ్యక్షురాలు సుమలతను నియమిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామయ్య, విజయకుమార్, ప్రచార కార్యదర్శి చంద్ర ఓబులేసు, స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కొమ్ము రఘురాముడు, మాలెపాడు గ్రామ అధ్యక్షులు కె.నారాయణ, ఎ.గంగరాజు, మాతయ్య, సోమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

మాలలు ఐక్యతతో అభివృద్ధి ఫలాలు అందుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాలలు ఐక్యత తో సంక్షేమ అభివృద్ధి ఫలాలు పొందుకోవాలని జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతన్య లు కోరారు. రాజంపేట రోడ్డు మరియు భవనాల అతిథి గృహం లో ఏర్పాటు చేసిన మాల ల ఐక్యత అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మాల లకు జనాభా ప్రతిపదికన ఎక్కువ సీట్లు కేటాయించాలని అందరు ఐక్యత తో అభివృద్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగం సంజీవ్, మల్లికార్జున, పాల్గొన్నారు.

.. రహదారి ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి) న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టినా తిరిగి కోర్టుకు వెళ్లి రైతులైన తమను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. తమ పొలాల్లోకి వెళ్లేందుకు కనీసం ఐదు అడుగుల స్థలం కోరినా ససేమిరా అంటూ ఆ పొలానికి సమీపంలోని భువనగిరి పల్లె, కొండలోపల్లె, రాంనగర్, డి బి ఎల్ పల్లె కు చెందిన సుమారు 500 మంది రైతులను ఇక్కట్లు పాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తమ పొలాలకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగేశ్వర రాజు, మాధవ రాజు, సుబ్బు పాల్గొన్నారు.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలను డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఎంతో ఆనందంగా, సంతోషంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ ఆయురారోగ్యాలతో వంద పుట్టిన రోజులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. ఏఐసిసి కార్యదర్శి సేవలు పార్టీకి ఎంతో అవసరమని, మరిన్ని సేవలు కాంగ్రెస్ పార్టీకి అందించాలని కోరారు. రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి రమణి, జిల్లా చీఫ్ సెక్రెటరీ అమీర్ భాష, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, సెక్రెటరీ బషీర్, జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్, డీసీసీ సహాయ కార్యదర్శి చాంద్ బాషా, మండల ప్రెసిడెంట్ ఆఫిజుల్లా, సద్దాం పాల్గొన్నారు.

పరస్పర సహకారంతోనే సత్ఫలితాలు

విశాలాంధ్ర - కడప : దూదేకులు పరస్పర సహకారంతోనే సత్ఫలితాలు సాధ్యమనే సత్యాన్ని గ్రహించి నడుచుకోవాలని దూదేకుల భవన కమిటీ నాయకులు అజ్మతుల్లా, ఆయిల్ మిల్లు ఓబులేసు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని దూదేకుల భవన్ లో దూదేకులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న చిన్న లోపాలను భూతద్దంలో చూసుకోవద్దన్నారు. ఎదుటి వారిలోని లోపాలను వెదకడం సులభమనే సంగతిని గుర్తుంచుకోవా లన్నారు. పాజిటివ్ థోరణితో ముందుకు సాగాలని తెలిపా రు. వ్యక్తిగత సంబంధాలను బంధుత్వాలుగా మార్చు కోవడం ద్వారా సమ సమాజం సాధ్యమవుతుందన్నారు. తద్వారా సామాజికంగా అభివృద్ధి చెందుతామన్నారు. చిన్న చిన్న లోపాలను వేలెత్తి చూసుకుంటే కులాంతర వివాహాల పరిస్థితి ఏమిటో ఆలోచన చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మున్నూరు అక్బర్, బాబయ్య, ఖాదరయ్య, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ హుస్సేన్, దస్తగిరి, పలువురు సంఘం సోదరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్దే చంద్రబాబు ఏకైక లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలోని మహిళల అభివృద్దే తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడి ఏకైక లక్ష్యం అని టిడిపి మహిళా నాయకురాలు నగిరిపాటి రేవతి పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంఛార్జి రథసారథి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో నాగవరం అరుంధతి వాడ, సిద్దారెడ్డిపల్లి అరుంధతివాడ, జెట్టివారి పల్లి అరుంధతివాడ, బాలాజీ కాలనీ అరుంధతివాడ తదితర ప్రాంతాలలో రేవతి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పై విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గతంలో ఎ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 2024 లో ఎన్ని శక్తులు ఎకమైనా చంద్రబాబును ఏమీ చేయలేరన్నారు. చంద్రబాబుది శాంతియుత యుద్ధం అని పేర్కొన్నారు. సైకిల్ ను మరవద్దన్నారు. టిడిపి గెలుపు చారిత్రాత్మకం కావాలన్నారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హరి, రిటైర్డ్ తహశీల్దార్ నగిరిపాటి సుబ్రమణ్యం, పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న, నగిరిపాటి రాయుడు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గణేష్ రాయల్స్ ఎంసిసి క్రికెట్ ట్రోఫీ ప్రొద్దుటూరు జట్టు కైవసం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని పెప్సీ గ్రౌండ్స్ లో మైదుకూరు క్రికెట్ క్లబ్ గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో జనవరి 21 నుండి ఏర్పాటుచేసిన ఉమ్మడి కడప జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఎం సి సి క్రికెట్ ట్రోఫీని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సుశాంత్ లెవెన్ జట్టు కైవసం చేసుకుంది. ఉమ్మడి కడప జిల్లా నుండి 36 టీములు ఈ పోటీలలో పాల్గొనగా ప్రొద్దుటూరు సుశాంత్ లెవెన్ జట్టు మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టు ఫైనల్ కు చేరుకోగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ప్రొద్దుటూరు ప్రశాంత్ లెవెన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్లో మ్యాచ్లో విజయం సాధించి ట్రోఫీని పొందిన ప్రొద్దుటూరు సుశాంత్ లెవెన్ జట్టుకు 50వేల 16 రూపాయలను మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా 50వేల రూపాయలను అందించగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఏపీ రవీంద్ర విజేతలకు అందించారు. రన్నర్స్ గా నిలిచిన మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టుకు ధన పాల సందీప్ రాయల్ 30 వేల 16 రూపాయలను అందించారు. ఈ క్రికెట్ పోటీలను విజయవంతంగా జరగడానికి సహకరించిన ప్రముఖ న్యాయవాది కామనూరు శ్రీనివాసులు, ఏపీ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఏపీ రవీంద్ర, పాశం మారుతి లను మైదుకూరు క్రికెట్ క్లబ్ క్రికెట్ ట్రోఫీ నిర్వాహకులు సునీల్,నారాయణ, గోవిందు, గంగులు, రాజా, భాష,జస్వంత్‌లు సత్కరించారు.

వైసీపీ ఎంపీటీసీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం బుక్కాయపల్లె ఎంపీటీసీ చెన్నక్క గారి సిద్దారెడ్డి, రఘు రాముడు వారి అనుచర వర్గం ఆదివారం బుక్కాయపల్లె లో తిరుమల తిరుపతి మాజీ చైర్మన్ మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను,పార్టీ నీ నమ్మి పార్టీలో చేరిన వారికి తగిన స్థానం కల్పిస్తానని అండగా ఉంటానని అందరితో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగినది.అనంతరం తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని పథకాలను వివరించి రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పందిటి మల్హోత్రా తెలుగుదేశం పార్టీ దువ్వూరు మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, బుట్ల సుబ్బారెడ్డి, సాగర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

కష్టమంటే తెలిసేలా పిల్లలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: పిల్లలకు కష్టమంటే ఏమిటో తెలిసే తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కడప రామకృష్ణ మిషన్ అధ్యక్షులు అనుపమానందస్వామి పేర్కొన్నారు. స్థానిక వివేకానందపాఠశాలలో ఆదివారం నిర్వహించిన 23వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలుపడి పిల్లలను పెంచామని గొప్పలు చెప్పుకునే తల్లిదండ్రులు సమాజంలో ఎదురయ్యే కస్టాల గురించి కూడా వివరించాలన్నారు. ఇందుకు స్వామి వివేకానంద వ్యక్తిత్వ పరిపూర్ణత్వానికి గొప్ప ఆదర్శమన్నారు. పిల్లల ఎదుగుదలకు సంబంధించి పలు మెళకువలు విశదీకరించారు. సర్వశిక్ష అభియాన్ డైరెక్టరు అంబవరం ప్రభాకం రెడ్డి మాట్లాడుతూ జ్ఞానానికి ఏకాగ్రతకు స్వామి వివేకానందుడు మారుపేరన్నారు. చదువుతో పాటు సంస్కారం జ్ఞానంతో లోకజ్ఞనం అధ్యాత్మికశక్తి భక్తిభావాలు కలిగి ఉండాలన్నారు. ఎంఈఓ సాదిక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో మమేకమై రోజు కనీసం గంటపాటు స్వేచ్చగా గడపాలన్నారు. ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ ప్రోత్సహించాలని తెలిపారు. ఎంఈఓ-2 స్టాలిన్ మాట్లాడుతూ మానసిక దృఢత్వానికి మూలం శారీరక దృఢత్వమన్నారు. ఇందుకు యోగా, వ్యాయామం వాటి గురించి పిల్లలకు వివరించాలన్నారు. కరస్పాండెంటు మాట్లాడుతూ స్వామి వివేకానందుడి అడుగు జాడల్లో పాఠశాల ఏ విధంగా పనిచేస్తుందో ఉదాహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

పుట్టా భారీ మెజార్టీతో గెలవాలని అభిమాని పాదయాత్ర

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని, అలాగే తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మండలంలోని నాగిశెట్టిపల్లె గ్రామ పంచాయతీకి చెందిన మాజీ టీడీపీ సర్పంచ్ నాగిపోగు రత్నం కుమారుడు నాగిపోగు రవిబాబు నందిపల్లె నుండి మైదుకూరు మండలంలోని కరుణగిరి పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మద్దతు తెలిపారు. అదేవిధంగా డిరసవంచ పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు, సీనియర్ నాయకులు సాంబయ్య, ముద్దు కృష్ణమనాయుడు, రామాంజనేయులు, మండలంలోని అన్ని పంచాయతీ టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. పాదయాత్రలో నాగిశెట్టిపల్లె గ్రామ నాయకులు గొల్లపల్లి రవిచంద్ర, గొల్లపల్లె కళ్యాణ్‌తో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకే జగన్ సభలు

ఆర్టీపీపీని పరిరక్షిస్తాం- కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి- ఈమారు వైసీపీకి పిడిగుద్దులు: టీడీపీ ఇన్-చార్జి 'భూపేష్' ఎద్దేవా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధం పేరిట బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని, అయితే ప్రజలు అమాయకులు కాదన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి గ్రహించాల్సి ఉందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం కాలనీలో (ఆర్టీపీపీ) బాబుష్యూరిటీ -భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు రూ.కోట్లు దండుకోవడమే విధిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేం దుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలని భూపేష్ కోరారు.

ఆర్టీపీపీని పరిరక్షిస్తాం: ఆర్టీపీపీ పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలను ప్రభుత్వం ఏర్పాటు కాగానే చేపట్టడం జరుగుతుందని భూపేష్ హామీ ఇచ్చారు. గతంలో ఈ పరిశ్రమను ఎన్టీపీసీలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ఇక్కడి ఉద్యోగులు, కార్మికులు సహకారం అందించడం ద్వారా అలాంటి కుట్రలకు ఆస్కారం లేకుండా చూస్తామని స్పష్టతనిచ్చారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల సమయంలో ముద్దులు కురిపించి అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఈ ఎన్నికల్లో పిడిగుద్దులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ నియోజకవర్గంలో పసుపు జెండాను ఎగురవేసి చంద్రబాబుకు కానుకగా ఇచ్చేందుకు ప్రజలు సంసిద్దంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాలనీలోని ప్రతి గడప వద్దకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించడంతో పాటు పార్టీ ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశా రు. మేనిఫెస్టోలోని పథకాల ద్వారా చేకూరు లబ్ధిని భూపేష్ కాలనీ వాసులకు వివరించారు. ప్రచార సమయంలో భూపేష్ లాండ్రీ షాపులోకి వెళ్లి బట్టలను ఇస్త్రీ చేయడం అక్కడి వారిని ఆకర్షించింది. అంతకు ముందు నేతలు ఇక్కడికి చేరుకోగానే స్థానిక శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల, పట్టణ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, ఎస్.సంజీవరెడ్డి, జనసేన మండల కన్వీనర్ జగదీష్ శ్రీనివాసు లు, రమణయ్య, వజీర్, శీను, నారాయణస్వామి, అంజి, వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, మనోహర్, పార్థసారథి నాయుడు, విజయశేఖర్‌రెడ్డి, తిరు పాల్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, జగదీష్‌రెడ్డి, వెంకటేష్, వెంకటరమణ, నాగేంద్ర, నరేంద్రారెడ్డి, పొన్నా చంద్ర, రాంప్రసాద్, శివశంకర్‌రావు, కుమార్‌రాజా, వెంకటకృష్ణయ్య, లోకేష్‌రెడ్డి, మునిస్వామి, శివకుమార్, రవికుమార్, పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీకి చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు గ్రామానికి చెందిన కోనేటి హరి నాథ్ వారి అనుచరులు ఆదివారం మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, సమక్షంలో కోనేటి హరినాథ్ తో పాటు కోనేటి విజయ్, కోనేటి పాములేటి, కోనేటి నడిపి, నరసయ్య , నాగరాజు, కోనేటి నరసింహ, కోకల హరినారా యణ ఎనమల రాజ, రాజా రమణయ్య, సొద్దల నాగేంద్ర, అబ్బిరెడ్డి గురివిరెడ్డి, చింతమాను మహానంది, ఉమ్మడి అఖిల్, సుద్దల మురళి, ఎర్రగుంట్ల గుర్రప్ప, బెల్లంకొండ సాయి, బండి రమేష్, దుర్గ మస్తాన్, పుల్లయ్య, సున్నం నరసింహులు, నరేంద్ర, కోనేటి బాలుడు ,పోకల జయన్న, పోకలు గురుశేఖర్ తో పాటు వారి అనుచర వర్గం వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి చాపాడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లవోలు సుధాకర్ రెడ్డి, పాపినేని రాంబాబు, తాహిర్ హుస్సేన్, అందే శ్రీనివాసులు, నాగేశ్వరరావు, నాగరాజు గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు.

23 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 23 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు, ఎర్ర వారి పాలెం,కేవీ పల్లి,కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ,కదిరి,ఎన్.పి కుంట, వేం పల్లి, చక్రాయ పేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందు లో అర్హులైన 23 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఉచితంగా కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాషా,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పాత పింఛను పునరుద్ధరించే వారికే ఓటు

విశాలాంధ్ర-రాయచోటి: పాత పింఛను పునరుద్ధరణకు హామీ ఇచ్చే వారికే ఉద్యోగ ఉపాధ్యా యుల ఓటు అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి హరి ప్రసాద్ షేక్ జాబీర్ తెలిపారు. ఆదివారం రాయచోటి లోని స్థానిక అలీమాబాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓట్ ఫర్ ఓపిఎస్ గోడపత్రా లను విడు దల చేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగిగా జీవితకాలం సేవలు అందించి పదవీ విరమణ అనంతర భవిష్యత్తు భద్రత కోసం పోరాడి సాధించుకున్న పెన్షన్ నేటి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు సదరు పెన్షన్ రద్దు చేసి సిపిఎస్ అంటూ జీపిఎస్ అంటూ వారి భవిష్యత్తును అంధకారంలో నెట్టే చర్యలను ఖండించారు. ఎవరైతే ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పింఛను ఇస్తామని వారి మేనిఫెస్టోలో ప్రకటిస్తూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరణ ఫైల్ పై మొదటి సంతకం చేస్తామని హామీ ఇస్తారో వారికే ఉద్యోగ ఉపాధ్యాయుల ఓటు అనే నినాదాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ప్రసాద్, రాయచోటి మండల అధ్యక్షుడు హఫీజుల్లా ,సహా అధ్యక్షుడు రఫీ, చిన్నమండెం మండల సహాధ్యక్షుడు కిఫాయతుల్లా మరియు మండల కోశాధికారి ఆదిల్, గాలివీడు మండల నాయకులు రియాజ్ పాల్గొన్నారు

ఆశీర్వదించండి

- అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట
- అర్హులందరికి సంక్షేమ పథకాలు

:ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం పక్షాన ఆర్థిక లబ్ది చేకూర్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించడం ద్వారా జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి బాసటగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. పురపాలిక పరిధిలోని మూడవ కౌన్సిల్ వార్డు వినాయకనగర్ ప్రాంతంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వార్డు కౌన్సిలర్ భాస్కర్‌తో కలిసి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడికి సహాయం చేసే విషయంలో రాజకీయాలతో, పార్టీలతో సంబంధం లేదని వారి అభివృద్ధికి అన్ని రకాలుగా ప్రభుత్వమే తోడ్పాటు అందించాలన్నదే సీఎం జగన్ నమ్మిన సిద్ధాంతమన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధితోనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమా నికి సీఎం జగన్ పెద్దపీట వేశా రని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే జగన్ ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత సచివాలయ సిబ్బం దికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసే అవకాశం లభించడం తనకు ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వజ్రా డేవిడ్‌తో పాటు ఆ పార్టీకి చెందిన ఓబుల్‌రెడ్డి, సలీం, హరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు నాయకులు అక్కడికి చేరుకోగానే బాణాసంచా పేలుళ్లతో పూలవర్షం కురిపిస్తూ స్థానిక శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

వైసీపీలో పలువురు చేరిక:

పురపాలిక పరిధిలోని 13వ కౌన్సిల్ వార్డులో కొలిమి బాషాతో పాటు పలు కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతిఒక్కరు కష్టపడాలని ఆయన వారికి సూచించారు.

భక్తుల సందడిలో నల్ల గంగమ్మ తల్లి ఆలయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె గ్రామంలో వెలిసినదేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుల సందడిలో మార్మోగింది .విశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలం కరణలో అలంకరించారు. పరుగు రాష్ట్రాల నుంచి భక్తులు విశేషంగా పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు.ఆలయ నిర్మాణ కర్త, ధర్మకర్తల మండలి చైర్మన్ మునగా మురళీ స్వామి,ఈఓ కొండారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు వసతి సౌకర్యాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. 11 సీలింగ్ ఫ్యాన్లు వితరణు: కడప యర్రగుంట్లకు చెందిన స్వీట్ స్టాల్ యజమాని హరిబాబు 11 సీలింగ్ ఫ్యాన్లను ఆలయానికి వితరణగా అందచేశారు. దాత కుటుంబ సభ్యులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

250 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న ప్రాథమిక పాఠశాలలో జేపీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో 250 మందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీపీ షుగర్ పరీక్షలతో పాటు డాక్టర్లు జయప్రకాశ్ రెడ్డి అబ్దుల్ ఘని పలు వ్యాధులకు చికిత్సలు అందించి పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రశాం త్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికి తెలుగుదేశం పథకాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడు మిని మహానాడులో ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజం పేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చంగల్ రాయులు, రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు అధ్వర్యంలో టిడిపి నాయకులు కోడూరు మేజర్ గ్రామపంచాయితీ మాజీ ఉప సర్పంచ్ నార్జాల హేమరాజ్, మాజీ ఎంపిటిసి ఇంచార్జీ బత్తిన ఆనంద్ యాదవ్, టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు కొమరాల రాజ శేఖర్, యూత్ నాయకులు యామల ఉదయ్, జి.మణి, శీను తదితరులు న్యూ కృష్ణా నగర్, నరసరాంపేట తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి చంద్ర బాబు ప్రకటించిన పథకాలు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత పథకం,ఒక కుటుంబానికి సంవత్సరానికి 3 సిలిండర్లు, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి 15 వేలరూపాయలు, నిరుద్యోగ భృతి 3 వేలరూపాయలు, మహిళకు నెలకు 15 వందల రూపాయలు, వ్యవసాయ రైతులకు 20 వేలరూపా యలు, ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి టీడీపీ చేరుతున్న సందర్భంగా కడప నగరంలో స్థానిక వై జంక్షన్ నుంచి ర్యాలీగా బయలుదేరి అష్టలక్ష్మి కళ్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 2,3,5,6,13,40,42,44, మొత్తం 8 డివిజన్లకు చెందిన 250 మంది తెలుగుదేశం పార్టీ లో చేరినారు.రాష్ట్ర పొలిట్ బ్యూరోసభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాధవి పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను యువతలోనూ చైతన్యం కల్పించేందుకు, రవి శంకర్ రెడ్డి లాంటి వ్యవస్థ పట్ల అవగాహన,చైతన్యం, కలిగిన నాయకులు తెలుగుదేశం పార్టీకి రావడం మంచి శుభ పరిణామం అని తెలిపారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలగా రాక్షస పరిపాలన పరిపాలనలో యువత, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, తీరని అన్యాయం జరిగిందని తెలియజేశారు, కడప నగరంలో అభివృద్ధి చేయకుండా, అధికారం అడ్డం పెట్టుకొని వేల కోట్ల రూపాయలు స్థానిక డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సంపాదించుకుంటున్నాడని. ప్రశ్నించిన మాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని. అన్నారు. అంజద్ భాషా కు ఏమాత్రం ధైర్యం ఉన్న అవినీతిపై చర్చకు సిద్ధం ఏ క్కడికి పిలిచినా వస్తానని సవాల్ విసిరారు. తన దగ్గర ఉన్న ఒక పేటీఎం బ్యాచ్ తో ఆరోపణ చేస్తున్నారని, దమ్ముంటే 2004 నుంచి ఇప్పటి వరకు అంజద్ భాషా ఆస్తులపై విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తా ఉందని, కడపలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కడప నగరంలో జరిగిన భూకబ్జాలు అవినీతి పై విచారణ జరిపిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తారని ఎంతో ఆశతో ఉన్న జిల్లా యువతకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వము నమ్మకద్రోహం చేసిందని. మరో పక్క ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు.రాష్ట్రంలో ఉన్న అన్ని వ్యవస్థలు రాష్ట్ర ప్రభుత్వం సర్వనాశనం చేసి రాష్ట్రంలో జరుగుతున్న ఉద్యోగ, నిరుద్యోగులు చేస్తున్న ఉద్యమాలను అణిచి వేసిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని. అప్పుడు అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. కబ్జాలులేని కడప ను చూడాలనేదే ఇక్కడ ప్రజల కోరికని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కడప అభ్యర్థి మాధవి గారి గెలుపుతోనే అది సాధ్యమవుతుందని అందుకు శక్తికి మించి యువతను చైతన్యపరిచి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమము లో రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్,టీడీపీనగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, బిసి నాయకులు రాంప్రసాద్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సబ్ జూనియర్ జిల్లా హాకీ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ :స్థానిక బీటీ కాలేజీ హాకీ మైదానంలో ఆదివారం జిల్లా సబ్ జూనియర్ హాకీ జట్టు ఎంపిక చేశారు. జిల్లా నుంచి పలువురు హాకీ క్రీడాకారులు ఎంపికకుహాజరయ్యారు. జిల్లా జట్టుకు 18 మందిని ఎంపిక చేశారు. మరో ఇద్దరినిస్టాండ్బుగా ఎన్నికయ్యారు. ఇందులో గణేష్, భానుప్రకాష్, బాలాజీ,కిరణ్ కుమార్, వి.యోగవేంద్రరెడ్డి, ఎస్.నజీరుల్లా, పి.జయప్రకాష్,హర్షవర్ధన్, కె.జస్వంత్, టి.సాయిహితేష్, రవితేజ, ధనుష్, ఎస్.హర్షవర్ధన్, పి.నికిలేష్, వి.రవికాంత్, మిథున్రెడ్డి, చాణుక్యసాయి, షేక్ మహమ్మద్, జాహీర్, స్టాండ్ బైలుగా జగన్మోహన్రెడ్డి, రోహిత్లు ఎంపికైనట్లుఅన్నమయ్య హాకీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ తెలిపారు.కార్యక్రమంలో కోశాధికారి ప్రసాదొడ్డి, సీనియర్ పీడీ రాజు, కోచ్ నౌషాద్,మేనేజర్ హరిబాబు, ఫిజియోథెరఫిస్టు వంశీ, పీడీలు జలజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు కర్నూలులో ఈనెల 10నుంచి 12 వరకు జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

మూగజీవులకు దాహం తీర్చిన సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కలికిరి: కలిగిరి మండలం లో కలికిరి మేజర్ పంచా యతీ సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్ కుమార్ రెడ్డి మూగ జీవులకు దాహం తీర్చినాడు. మూగజీవులకు ఎండాకాలం దగ్గర పడుతున్నడంతో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాయని కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆవులకు పక్షులకు ఇతర మూగజీవులకు దాహం తీర్చడానికి ఒక గుంత ఏర్పాటు చేసి నీటి దాహం తీర్చినాడు గతంలో కరోనా సమ యంలో వాటర్ ట్యాంకులు ఉపయోగించి ఎన్నో మాట లు మూగజీవాలకు దాహం తీర్చినాడు సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిగిరి పట్టణంలో ఎండాకాలంలో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రజలకు ట్యాంకర్ సహాయంతో ప్రతి ఇంటికి నీరు అందించాడు.

కలికిరి నుండి తిరుపతికి బయల్దేరిన రెడ్డి సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-కలికిరి:తిరుపతిలో నేడు రెడ్డి సుమతి రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న భక్త మల్లారెడ్డి ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ సభలో పాల్గొనడానికి కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ నాయకులు, సభ్యులు సమూహంగా బయల్దేరారు. ఈ సందర్భంగా రెడ్డి కులం ఐక్యతను ప్రతి ఒక్క రెడ్డి సోదర సోదరీమణులు ప్రపంచానికి చాటి చెప్పి ఆదర్శవంతంగా ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు.భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఏడవ వార్షికోత్స వంలో ఫౌండర్ సుమతి రెడ్డిని సన్మానిస్తున్న కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి, నారే రాంప్రసాద్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, తాతిరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజారెడ్డి, ఎల్లారెడ్డి జగన్నాథరెడ్డి, శేషుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ది పెత్తందార్ల ప్రభుత్వమే

-పేదలకు ద్రోహం చేసిన ఈ సర్కార్ ను సాగనంపాలి

వీసీకే సత్యాగ్రహంలో టిడిపి, జనసేన, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నేతల ఫైర్

విశాలాంధ్ర-మదనపల్లె : తమది పేదల ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్ని సన్నాయినొక్కులు నొక్కినా, ముమ్మాటికీ జగన్ ది పెత్తందార్ల ప్రభుత్వమేనని, పేదలకు ద్రోహం చేసిన ఈ సర్కారును వెంటనే సాగనంపాలని వీసీకే పార్టీ నిర్వహించిన సామాజిక సత్యాగ్రహంలో పాల్గొన్న టిడిపి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వీసీకే పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సత్యాగ్రహం పేరుతో నిరసన దీక్ష జరిగింది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ జరిగిన ఈ ఆందోళనలో టీడీపీ నేత, మాజీ శాసన సభ్యుడు యం. షాజహాన్ బాషా, జనసేన రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, కాంగ్రెస్ నాయకుడు రెడ్డి సాహెబ్, సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు, సీపీఐ నాయకుడు కోటూరి మురళి, వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొని, సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలియజేశారు. జగన్ సర్కార్ చేస్తున్న సామాజిక విద్రోహంపై ఈ ఆర్టీల నేతలు నిప్పులు చెరిగారు. సకల సామాజిక వర్గాలకూ అన్యాయం చేసిన జగన్ సర్కారు, సామాజిక న్యాయ సాధికార యాత్ర అంటూ నిస్సిగ్గుగా ఊరేగుతుందని ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.టి.యం శివప్రసాద్ మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వంలో పేద - మధ్యతరగతి వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని, నాలుగున్నర ఏళ్లుగా జగన్ సర్కారు చేస్తున్న దగాపై పేదల ధర్మాగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి తెలియజేసేందుకే సామాజిక సత్యాగ్రహం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. సత్యాగ్రహంలో పాల్గొని సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నేతలకు అయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ దీక్షా శిభిరం పేదల భవిష్యత్తు కోసం కొన్ని డిమాండ్స్ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తెచ్చింది. రేపటి నుండి జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ డిమాండ్ల పరిష్కారం కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీసీకే రాష్ట్ర అధికార ప్రతినిధి యు. గణపతి, రాష్ట్ర కార్యదర్శులు ముత్యాల మోహన్, డాక్టర్ ప్రభు, పాలకుంట శ్రీనివాసులు, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) నాయకులు ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, పల్లం తాతయ్య, బురుజు లక్ష్మీనారాయణ, సచిన్, బాలకృష్ణ, టి.ఎ. పీర్ బాషా, రవిశంకర్, రెడ్డిప్రసాద్, రాయల్ సూరి, తలారి కృష్ణ, క్రాంతి, జనార్దన్, గంగాధర్, చంద్ర, ఇర్ల రమణ, సిపిఐ నాయకులు తోపు కృష్ణప్ప, సాంబశివ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.సామాజిక సత్యాగ్రహం డిమాండ్స ప్రభుత్వ వసతీ గృహాల్లోని విద్యార్థులకు కడుపునిండా తిండి పెట్టేందుకు మూడు, నాలుగు తరగతుల వారికి నెలకు 2000/- రూపాయలు, ఐదు నుండి పది తరగతుల వారికి 3000/- రూపాయలు, ఇంటర్ మరియు డిగ్రీ వారికి నెలకు 4000/- రూపాయలు, పీజీ ఆపై చదువుల వారికి నెలకు 5000/- రూపాయలు మెస్ చార్జీలు ఇవ్వాలి. కొత్తగా ప్రభుత్వం ఆర్టీసీ కోసం హైర్ చేసుకుంటున్న 954 హైర్ బస్సులు ఎస్సీ, ఎస్టీల నుండే తీసుకొనేలా ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలి. పేదలకు మూడు సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి. మూడోందల జనాభా దాటిన దళిత వాడలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు మరియు ఇతర కార్పొరేషన్లకు ప్రస్తుత బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. సబ్ ప్లాన్ నిధులతో దళిత, గిరిజన బంధు పథకం తెచ్చి, యువత స్వయం ఉపాధికి పది లక్షల సాయం అందించాలి. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న లక్షా యాభై వేల పోస్టులు.. మరో 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి. ఏపీ స్టడీ సర్కిల్, అంబేడ్కర్ స్టడీ సర్కిల్ వెంటనే పునరుద్దరించాలి. విదేశీ విద్య పథకానికి అంబేడ్కర్ పేరే పెట్టాలి. రైతుకు ఏడాదికి 50వేల రూపాయల పంట సాయం, కూలీలకు కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలి. ఉద్యోగ హామీ చట్టం తెచ్చి, నిరుద్యోగులకు ఉద్యోగం లేక ఉపాధి సాయం లేక నెలకు 5వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. కరోనా నేపథ్యంలో యూనిట్స్ సిక్ అయ్యున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు తదితర కార్పొరేషన్ల లబ్ధిదారుల రుణాలు మరియు ఎన్.ఎస్.ఎఫ్.డి.సి రుణాలు మాఫీ చేయాలి. మద్యం షాపులు సగానికి తగ్గించి, మద్యపాన నిషేధం హామీ అమలు వైపు అడుగులు వేయాలి. ఇ.డి.ఐ.ఐ అనుసంధానంతో వ్యాపార, పారిశ్రామిక నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. పరిశ్రమల శాఖ వద్ద పెండింగ్ లో వున్న సబ్సిడీలు ఇతర రాయితీలు వెంటనే విడుదల చేయాలి. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఐదు లక్షల సాయం, అత్యాచార కేసుల్లో బాధితులకు 10 లక్షల కాంపంజేషన్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

మిట్స్ విద్యార్థులు వెలుగు ఫౌండేషన్‌కు విరాళం

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె సమీపంలోని మదన పల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల ఏం.సి.ఏ విభాగములో మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులు మదనపల్లెలోని వెలుగు ఫౌండేషన్‌కు "హెల్పింగ్ హ్యాండ్స్" కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు బియ్యం బస్తాలు, నోట్ పుస్తకాలు అందజేసారు. వెలుగుకు చెందిన 100 మంది విద్యార్థులకు పెన్ను, మెట్రియల్స్, ఆట బొమ్మలు మొదలైనవి అందజేశారు. రూ.18650 విలువైన వస్తువులను మరియు బియ్యం బస్తాలు విద్యార్థులు అందజేసినట్లు ఏం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. కార్యక్రమం లో ఏం.సి.ఏ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మరథముతు, విద్యార్థులు పాల్గొన్నారు.

124సార్లు మీకోసం బటన్ నొక్కాను.. నాకోసం రెండు సార్లు నొక్కండి అనడం హాస్యాస్పదం

టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబురెడ్డి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా

విశాలాంధ్ర-పీలేరు: జగనన్న మీ కోసం 124 సార్లు బటన్ నొక్కాడు మీరు కేవలం జగనన్న కోసం రెండు సార్లు బటన్ నొక్కండి ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి అంటూ బహిరంగ సభలో జగన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధికోటపల్లె బాబురెడ్డి, మండలఅధ్యక్షులు వారణాసి శ్రీకాంత రెడ్డిఅన్నారు. పీలేరుపట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలను చెప్పుచేతల్లో పెట్టుకొని పెట్టుబడులు రాక,నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలులేక,ఆరోజు చంద్రబాబు కియా కార్ల కంపెనీ రప్పించి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. నేడు జగన్ రెడ్డి జాకీ,అమరరాజా కంపెనీలను వెళ్లగొట్టడం కార్మికుల కడుపుకొట్టడం తగదన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రద్దుచేసి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికారిక కార్యదర్శి పురం రామ్మూర్తి,పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి, అలియాస్ కంచి సూరి, ప్రధాన కార్యదర్శి, పసుపులేటి లక్ష్మీకర, ప్రముఖ నాయకులు కొత్తపల్లి శ్రీనాధ రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర, చెన్నారెడ్డి కాలనీహరి, మైనార్టీ నాయకులు షౌఖత్, మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ పీర్,జయచంద్రారెడ్డి,ఎస్సి నాయకులు సుభాష్, కృష్ణయ్య,బిసి నాయకులు గాండ్ల విజయ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ముబారక్, షరీఫ్, శ్రీనివాసులు,బాబు,వెంకట రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త గజ్జలవాండ్లపల్లిలో వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండలం గజ్జల వాండ్ల పల్లి లో ఆదివారం ఉదయం కలికిరి పట్టణానికి చెం దిన యస్ పి యస్ హాస్పిటల్స్ వైద్య బృందం పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, దాదాపు 150 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు టానిక్‌లు, ఇంజక్షన్లు ఇచ్చారు. 70 మందికి పైగా ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి టాబ్లెట్స్ పంపిణి చేశారు. హాస్పిటల్ వైద్యులు సీనియర్ సర్జన్ డాక్టర్ మొహమ్మద్ వసీమ్, స్త్రీ వ్యాధులకు నిపుణురాలు డాక్టర్ సిమ్రాన్‌లు పాల్గొని ఆరోగ్యం మీద పలు జాగ్రత్తలు సూచించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి నుండి షైక్ అల్తాఫ్ పాల్గొని ముందు ఉండి నడిపించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పాలనధికారి రెడ్డి బాషా, నర్సులు నీలిమ, నీలోఫర్,చందన పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.25,116 విరాళం

విశాలాంధ్ర- గుర్రంకొండ :మండలంలోని చెర్లోపల్లిలో వెలసిన రెడ్డమ్మ దేవస్థాన పునర్నిర్మాణానికి చిత్తూరు జిల్లా, సదుం మం, పిడి గోగుల వారి పల్లికి చెందిన కదిరప్ప కుమారుడు చి. భార్గవ కార్తికేయ పేరున రూ.25,116 విరాళంగా అందించారు. ఆలయ సాంప్రదాయ ప్రకా రం దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, ఆశీర్వాదము అందజేశారు. ఈ మొత్తాన్ని దాతలు ఆన్ లైన్ ద్వారా ఇండియన్ బ్యాంకు వాయల్పాడులో ఆల య ఖాతాకు జమ చేశారు. ఆలయ అభివృద్ధికి సహ కరిస్తున్న దాతలకు ఆలయ చైర్మన్ నరసింహా రెడ్డి ,ఈవో మంజుల ధన్యవాదాలు తెలియజేశారు.

సుండుపల్లెలో "జనంలోకి జనసేన"

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలో జనంలో జన సేన సుండుపల్లె మండలంలో "జనంలో జనసేన" కార్యక్రమం ఫించాలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ప్రజలు ఎదురుకుం టున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఒంటేరు రాజా, కత్తి రమేష్, షరీఫ్, శీను రాజు, గణేష్ శంకర్ రాజు,శీను, సంతోష్, గని, రమణ, హరి, అంజి నంద్యాల నాగరాజా, సురేష్ ,మనోహర, అబ్దుల్లా, శంకర్, హరీష్, నాగరాజా, నారాయణ, నాగార్జున, వెంకట సుబ్బయ్య, చంద్రశేఖర్, వెంకటనారాయణ, మదన కుమార్, సురేష్, మంజునాథ, రామయ్య, సాయి ప్రతాప్, స్వామి, రెడ్డి మస్తాన్, అనిల్ కుమార్. గణేష్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కడవకూటి సుధాకర్, రాజేష్ వర్మ,, కె.ఆర్, శింగమల సాయిరాం పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి: బీటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: తెలుగుదేశం పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్, టిడిపి అభ్యర్థి బీటెక్ రవి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని రోటరీ పురం లో ఆదివారం నిర్వహించిన బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో అంశాలను ఇంటింటికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. జగన్ అసమర్థ పాలన వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగన్ పాలనపై విసిగెత్తిపోయిన ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో కచ్చితంగా టిడిపి అధికారం చేపడుతుందని. పులివెందుల అసెంబ్లీ నుంచి కూడా విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన టిడిపి నాయకులకు ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా నీరాజనం పట్టారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయన సతీమణి మా రెడ్డి లతా రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిహెచ్‌పిఎస్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా దళిత హక్కుల పోరాట సమితి 2024 రాష్ట్ర డైరీని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలిచంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గాలి చంద్ర మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాడటం అంటే ఎంతో సాహసోపే తమైన కార్యక్రమమని, అటువంటి డైరీని ఆవిష్కరిస్తున్నం దుకు మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆనాడు రాజ్యాంగంలో అంబేద్కర్ దళితుల కొరకు పొందుపరచిన చట్టాలను అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టసభలు మీద,పోలీసులు న్యాయ వ్యవస్థ మీద ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత మైనార్టీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దాడులు పెరిగిపోయాయి. మతం ప్రాతిపదికన మెజార్టీలను సంతృప్తి చెందిచడానికి అన్నదమ్ముల్లా కలిసి ఉన్న భారత దేశ ప్రజలను విడదీస్తూ పరిపాలన సాగించడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న భారతదేశం కాకుండా నేడు పూర్తిగా మనువాదుల చేతులలోకి వెళ్లిందన్నారు, అంబేద్కర్ మనుధర్మ శాస్త్ర ప్రతులను దగ్ధం చేయండి అని పిలుపునిస్తే నేడు మనువాదులే రాజ్యమేలే పరిస్థితికి వచ్చిందన్నారు, తద్వారా దేశంలో దళితుల పైన దాడులు కుల వివక్షత పెరిగిపోయాయి అన్నారు, ఇటువంటి మను వాదానికి మద్దతు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా దళితులపై దాడులు హత్యలు, హత్యాచారాలు జరుగుతున్న పట్టించుకోకుండా యదేచ్చగా బిజెపికి మద్దతిస్తూ దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటుందన్నారు, దళితుల చేతుల్లో ఉన్న భూములను భూ హక్కు చట్టం ద్వారా మార్పులు చేసి అగ్రవర్ణాలకు చెందే విధంగా దళితులకు ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి నవరత్నాలు చూపెడుతూ మోసం చేస్తుందన్నారు, ఈ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ వందల వేల అడుగులలో అడుగులో విగ్రహాలు పెట్టడం ద్వారా దళితులకు ఏమి మేలు జరగదు అన్నారు, ఇందులో సామాజికంగా హార్దికంగా సమానత్వం వచ్చినప్పుడే కుల వ్యవస్థ పూర్తిగా అంతమైనప్పుడే దళితుల అభివృద్ధి చెందుతారు, ఈ ప్రభుత్వాలు అప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళిగా ఉంటుంది కానీ ఆయన ఫోటో విగ్రహాలను చూపించి దళితులను మోసం చేయడం మానుకోవాలన్నారు, దళితులు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిశితంగా విశ్లేషించుకుని చైతన్యవంతంగా మారాల్సిన అవసరం ఉందన్నారు, దళిత హక్కులపోరాట సమితి దళితులను పేదలను చైతన్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, కేవలం దళితుల సమస్యల కొరకే కాక సమాజంలో ఉండే అన్ని వర్గాలు, కులాల వారి సమస్యల కొరకు, పోరాటాలు చేయడం, సేవా కార్యక్రమాలు ద్వారా దళిత ప్రజలకు మరింత న్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కే.సి.బాదుల్లా ,డి డిహెచ్పిఎస్ కడప జిల్లా కార్యదర్శి కానగల మునెయ్య నగర అధ్యక్షుడు గోవిందు మున్సిపల్ యూనియన్ నాయకులు తారక రామారావు, నరసింహులు, రాజశేఖర్, ఈశ్వరయ్య, జాన్, వెంకటాద్రి, బాబు, విజయ్‌లు పాల్గొన్నారు.

ఫెస్టివల్ అవార్డులో ఉత్తమ దర్శకుడుగా జాకట్ రమేష్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: తిరుపతి మహతి ఆడిటోరియం నందు ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి 2024 ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్ లో ఉత్తమ దర్శకుడు విభాగంలో నందమూరి తారకరత్న హీరోగా నటించిన సారధి చిత్రంకు గాను దర్శకుడు జాకట రమేష్ ప్రముఖుల చేత అత్యున్నత పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. దర్శకుడు జాకట రమేష్ మాట్లాడుతూ నేను తీసుకున్న ఈ అవార్డు వెనకాల నందమూరి తారకరత్న కష్టం ఎంతో ఉందని, నేను కొత్త డైరెక్టర్ అయినప్పటికీ ఆయన ప్రోత్సాహం మాటల్లో చెప్పలేనిది, ఆయన ఈరోజు మా మధ్య ఉన్నంటే ఎంతో సంతోషపడేవారని, ఎంతో బాధపడుతూ చెప్పారు. అలాగే ఈ సినిమాలో నటించిన నటీనటులు మరియు టెక్నీషియన్లు, కూడా వారి శక్తికి మించి ఈ సినిమాకు సపోర్ట్ చేశారు ,వారి అందరికి కూడా కృతజ్ఞుండని చెప్పుకొచ్చారు. మా ప్రతిభ ను గుర్తించిన ఇఫ్మా కమిటీ అధ్యక్షులకు ప్రత్యేక ధ్యవాదాలు. దర్శకుడు జాకట రమేష్ చిన్నచిన్న లఘు చిత్రాలను తీస్తూ ఎన్నో అవార్డును కూడా సొంతం చేసుకొని ఈరోజు జిల్లాలోని చాలామంది కళాకారులతో పాటు నందమూరి వంశంలో అయినటువంటి తారకరత్న ని హీరోగా పెట్టి సారధి అనే స్పోర్ట్స్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రస్తుత పాఠశాల పరిస్థితులకు చదువు ఒక్కటే ముఖ్యం కాదు, గేమ్స్, స్పోర్ట్స్ కూడా చాలా అవసరం అని చక్కటి కథాంశాన్ని ఎంచుకొని ఎంతోమంది విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. 2020 సంవత్సరంలో కడప జిల్లా 72 మంది కళాకారులతో రదేరా అనే చిత్రం ను అతి తక్కువ బడ్జెట్లో చిత్రీకరించి ఎన్నో వడి దుడుకుల మధ్య సినిమా రిలీజ్ చేసి ప్రముఖ రచయిత, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసలు కూడా అందుకున్నాడు. తను తీసిన సినిమాలకు తనతో పాటు తన స్నేహితులు, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి ,సిద్దేశ్వర రావు నిర్మాతలుగా ప్రోత్సహించడంతో జిల్లాలోని ఎంతో మంది కళాకారులకు సినిమా రంగంలో ఒక స్థానం కల్పిస్తున్నందుకు ఎంతో మంది హర్షం వ్యక్తం చేశారు. తొందర్లోనే సారధి చిత్రం ఒక ప్రముఖ ఓటీటీ కంపెనీతో విడుదల చేయడానికి చర్చలు జరుగుతున్నాయి..

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. ఆదివారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాసం లో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ.7.25 లక్షల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ.... ఆరోగ్య శ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంపు చేయడం అద్భుతమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్స్ షేక్ మహమ్మద్ షఫీ, అరీఫుల్ల, నాయకులు జయచంద్రా రెడ్డి, నారపురెడ్డి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గోపాల్ కృష్ణ, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా... 31/2 వ డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్ల ఆధ్వర్యంలో మోచంపేట సచివాలయం పరిధిలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత మోచంపేట ఆటో స్టాండ్ వాటర్ ప్లాంట్ వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 31 వ డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్ల, ఇతర కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, అరీఫుల్ల, త్యాగరాజు, కమాల్ బాషా, కె. బాబు, యువనాయకులు ఉమైర్ నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, జయచంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, బీహెచ్ రహీం, ఎల్లారెడ్డి, పస్తం అంజి, సుంకేసుల బాదుల్లా, బి హెచ్ రహీం,గోపాల్ కృష్ణ, అరీఫుల్ల, అర్జున్, సిహెచ్ సునీల్, విజయ్ కిషోర్, మహిళా నాయకురాల్లు టివి సుబ్బమ్మ, , మరియులు, నసీమ సుల్తానా, కృష్ణవేణి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, ఉపాధ్యక్షులు ఎస్ శంకర్ రెడ్డి, కట్టాయానాదయ్య, సహాయ కార్యదర్శి బాలచంద్రయ్య, జిల్లా సమితి సభ్యులు భద్రయ్య, కొండయ్య, గురువయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవి సుబ్బారెడ్డి భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రైతాంగానికి రెండు లక్షల వరకు రుణాన్ని రద్దు చేయాలని రైతులు కౌలు రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి సాగు సహాయం కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే ఇన్పుట్ సబ్సిడీ బీమా పరిహారం చెల్లించా లని వ్యవసాయ పనిముట్లు సబ్సిడీను అందివ్వాలని కరువు తుఫాను వలన నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థి సమస్యల పైన ఈ నెల 8వ తారీఖున కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కాశీ రావు తోట రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి కెరీర్ గైడెన్స్ పుస్తకం

విశాలాంధ్ర-కాశినాయన : పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు కెరీర్ గైడెన్స్ పుస్తకము దిక్సూచి లాగా ఉపయోగపడుతుందని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెండ్లిమర్రి గ్రామం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థు లకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎలాంటి కోర్సుల్లో చేరాలి, ఎలాంటి విద్య ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అనే అంశాల మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమ ఆసక్తితో పాటు సామర్థ్యాన్ని గుర్తెరిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి జీవితానికి తొలిమెట్టు వంటిదని, అన్ని పై చదువులకు, ఉద్యోగాలకు ఈ మార్కులను కొలమానంగా తీసుకుంటారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, సమయాన్ని వృధా చేసుకోకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం పదో తరగతి చదువుతున్న 37 మంది బాలికలకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కె. ప్రభావతి, బాలికలు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ గుకుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం చేం దుకు ఆన్‌లైన్ ద్వారా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిశోర్ తెలిపారు. స్థానిక ఎస్‌పిఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది కూడా గురు కుల పాఠశాల ప్రవేశానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిం దన్నారు. 2011 జనవరి 9వ తేదీ 2015 ఆగస్టు మధ్య జన్మించి ఉండాలన్నారు. ఓసీ, బీసీ, కన్వర్టెడ్ క్రిస్టియన్లు 2003, 2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వం లేదా ప్రభుత్వం గుర్తించిన పాఠశాలల విద్యార్థులు అర్హులన్నారు. మరిన్ని వివరాలను ఆయా గురుకుల పాఠశాలల యందు తెలుసుకోవచ్చున్నారు. ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

16న జరిగే నిరసనలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : బీజేపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న, కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని ఈనెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కడప జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి, మనోహర్, దస్తగిరి రెడ్డి, సుబ్బారెడ్డి, అన్వేష్, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం కడప నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని వారు కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు ఒకవైపున పెట్రోల్ డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే దేశ సంపదను అంబానీ, అదాని వంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచి, వేతనం 600 రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మస్టర్ విధా నాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు తుఫాన్ నష్టపరిహారాలను ఇన్పుట్ సబ్సిడీలను రైతులకు వెంటనే ఇవ్వాలని, రైతులం దరికీ పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాగులో ఉన్న కౌలు రైతులకే, నష్టపరిహారాలు బీమా సౌకర్యం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్ల బిగించే విధానాన్ని నిలుపుదల చేయాలన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె గ్రామీణ ప్రాంత బంద్ జయప్రదం కోసం జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాదుల్లా, మల్లికార్జున, మద్దిలేటి సుబ్బారాయు డు, రైతు సంఘం నాయకులు యానాదయ్య, బాలచంద్రరయ్య,శంకర్ రెడ్డి బద్రయ్య, కొండయ్య, గురువయ్య, పక్కిరప్పతో పాటు మరికొంతమంది పాల్గొన్నారు.

వైసీపీ ఓ ఉన్మాదపార్టీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ అనేది ఉన్మాదపార్టీ అని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. వేంపల్లెలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ అసమర్థ విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ సర్వనాశన మైందన్నారు. జగన్ మనస్తత్వం చాక్లెట్ ఇచ్చి నెక్లెస్‌ను అపహరించే వాలకమన్నారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపైన, వివిధ సమస్యలపైనా నిర్మాణాత్మక విమర్శలు చేస్తే వైసీపీ నాయకులు సమాధానం చెప్పకుండా పారిపోతున్నారన్నారు. అంటే ప్రభుత్వంలో ఎంత అవినీతి, అక్రమాలు జరిగాయో తెలుస్తోందన్నారు. షర్మిలారెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ తల్లి విజయమ్మపై కూడా పరోక్షంగా విమర్శలు చేయడం శోచనీయమన్నారు. షర్మిలారెడ్డి, విజయమ్మలపై వైసీపీ నాయకులు విమర్శలు చేస్తుంటే జగన్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమన్నారు. జగన్‌కు తెలియకుండా ఎవరైనా షర్మిలారెడ్డిని, విజయమ్మను విమర్శించే దమ్ము ఉందా అంటూ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధుల నియామకం: ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ జిల్లాల వారిగా అధికార ప్రతినిధులను నియమించింది. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిలారెడ్డి, ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జిగా మాణిక్యంఠాకూర్ ఆధ్వర్యంలో సుమారు 15 మంది ప్రతినిధుల జాబితాను ఆదివారం విడుదల చేశారు. ప్రతినిధుల వివరాలను డాక్టర్ ఎన్ తులసిరెడ్డి వెల్లడించారు. శ్రీకాకుళం చింతాడ దిలీప్, విజయనగరం శ్రీనివాసరావు, విశాఖ వెంకట్రావ్, తూర్పుగోదావరి శివనగేష్, పశ్చిమగోదావరి గంగయ్య, కృష్ణా సతీష్, గుంటూరు రామకృష్ణ, ప్రకాశం శ్రీపతి సతీష్, నెల్లూరు సురేష్‌బాబు, అనంతపురం రామభూపాల్‌రెడ్డి, కడప ఎన్‌డి విజయజ్యోతి, కర్నూలు శ్రీనివాసులు, చిత్తూరు గోవర్ధన్‌రెడ్డి, బాపట్ల తాడికొండ వెంకటేశ్వరరావు, వీరిని తులసిరెడ్డి అభినందించారు. మీడియా సమావేశంలో నరసింహారెడ్డి, రామకృష్ణ, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, చెన్నకేశవ, సుబ్బరాయుడు, శివ, రవి, వినయ్, రాఘవ య్య, బద్రి, రాఘవయ్య, వెంకటేసు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ సభ్యత్వానికి గుడ్‌బాయ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కమ్మవారిపల్లెకు చెందిన ఎంపీటీసీ కల్వ కురి రమణ వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభ్యత్వానికి రాజీ నామా చేసి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటానని విలేకరుల సమక్షంలో ప్రస్తావించారు.

తాహసిల్దార్ హత్యను ఖండించిన సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : విజయనగరం జిల్లా బొండపల్లి తహసిల్దార్ ఎస్.రమణయ్య దారుణ హత్యను సిపిఐ ఖండిస్తున్నట్లు ఈ మేరకు సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రత్యేకించి విశాఖపట్నం కేంద్రంగా ఇటీవల కాలంలో చెలరేగిపోతున్న ల్యాండ్ మాఫియా ఆగడాలకు ఇది ప్రత్యక్ష తార్కాణమని పేర్కొన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన దోషులను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. రమణయ్య మృతికి సిపిఐ సంతాపం ప్రకటించిందని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు విశాఖతో సహ అనేక జిల్లాల్లో వెలుగుచూశాయన్నారు. ప్రభుత్వం మందకొడితనం వల్ల అసాంఘిక శక్తులు ఇంకా పేట్రేగిపోతున్నాయని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ల్యాండ్ మాఫీయాను అరికట్టి అన్ని ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడాలన్నారు. ఎన్నికలు వచ్చేలోపు అడ్డగోలుగా ప్రభుత్వ సహజ సంపదనంతా లూటీ చేసి సొంత జమానాలో వేసుకోవాలని తాపత్రయపడుతూ అధికార పార్టీ నేతల మాటున భూ కబ్జా గ్యాంగ్‌లు కడపలో యదేచ్ఛగా భూ అక్రమాలకు తెగబడే తీరును వేగవంతం చేశారన్నారు. ప్రభుత్వ భూమి, పట్టా భూమి అని సంబంధం లేకుండా నకిలీ డాక్యుమెంట్లతో కాజేయాలనే లక్ష్యంతో పయనిస్తున్న భూకబ్జాకోరుల ఆగడాలకు రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారు లు అడ్డుకట్ట వేయాలన్నారు. కడపలో రియల్ ఎస్టేట్, స్థిర, చరాస్తుల భూవివాదాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు.

రాయలసీమ జోన్ అధ్యక్షులుగా కటికం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాయల సీమ జోన్ సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట సమన్వయ కమిటీ అధ్యక్షు లుగా కటికం సుబ్రమణ్యం ను నేషనల్ ఛైర్మన్ కంచర్ల సురేష్ అధ్వర్యంలో ఎంపిక చేశారని సుబ్రమణ్యం ఆదివా రం పాత్రికేయులకు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు అం డగా నిలబడి సమాజంలో పేరుకు పోయిన లంచ గొండి తనాన్ని రూపు మాపడానికి తన వంతు కృషి చేస్తా నన్నారు. రాయల సీమ జోన్ 8 జిల్లాలలో మండల, నియోజకవర్గ స్థాయిలో కమిటీ లు వేసి సమాచార హక్కు చట్ట న్యాయ నిబంధనలకు కట్టుబడి సంస్థ అభివృద్ధికి పాటు పడతానన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వీరారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి వీరారెడ్డి అని వక్తలు కొనియాడారు. పులివెందుల ఎంఈవో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వీరారెడ్డిని స్థానిక సాయిబాబా బృందంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. విధుల నిర్వహణలో వీరారెడ్డి నిక్కచ్చిగా వ్యవహరించేవారన్నారు. ఉపాధ్యాయుడిగా మండల విద్యాశాఖ అధికారిగా వీరారెడ్డి అటు పాఠశాలలకు ఇటు విద్యార్థుల సంక్షేమం కోసం చేసిన సేవలు ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం వీరారెడ్డి, సుబ్బమ్మ దంపతులను దుశ్శాలువతో సత్కరించారు.

తైక్వాండో విద్యార్థులకు బెల్టు, సర్టిఫికెట్ల అందజేత

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలోని అన్నమయ్య తైక్వాండో అకాడమీ లో మాస్టర్ సగినాల పిచ్చయ్య ఆధ్వర్యంలో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ మరియు 1స్ట్ డాన్ బ్లాక్ బెల్ట్(కొరియన్) నేషనల్ రెఫరి సర్టిఫికేట్ ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికేట్ ను అందచేశారు. ఈ కార్యక్రమం లో కృష్ణాస్ లైఫ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ విన్యా, బ్రహ్మనపల్లి సర్పంచ్ ముబారకున్నీసా బేగం, కోచ్ లు జాహిద్ అలి,సుధాకర్ బాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.